RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 355 పేజీలు - 05 వెల - 04/- శనివారం 07 సెప్టెంబర్ 2024

బాధితులకు రుణ సాయం

- వరద నష్టంపై నేడు నివేదిక ఇస్తాం
- ఇన్సూరెన్స్ త్వరగా వచ్చేలా కృషి
- వ్యాపారులు నిలదొక్కుకునేలా చర్యలు
- ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తాం
- వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం
- ప్రజలకు సిఎం చంద్రబాబు హామీ

అమరావతి,సెప్టెంబర్6 ఆంధ్ర ప్రగతి:

శనివారం ఉదయం కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం రిపోర్టు పంపిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కంపెనీలు సీఎస్ఆర్ ద్వారా డైరెక్టుగా సాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వ్యాపారులు దెబ్బతిన్నారని... వారు నిలదొక్కుకునేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇన్సురెన్స్ సెటిల్ చేయాలంటే.. రియల్ టైంలో మానిటర్ చేస్తామని తెలిపారు. వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు అన్నారు.. ప్రకాశం బ్యారేజి 12 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చిందని.. . దీంతో దీన్ని కూడా స్ట్రీమ్ లైన్ చేసేలా ఏం చేయాలనే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరామని అన్నారు. ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తామని అన్నారు, డాక్యుమెంట్లు తిరిగి వారివి వారికి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రిపోర్టు తాను పంపిస్తానని.. ఇంత వరకూ అయితే తాను పోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వీరందరికి రీహ్యాబిలిటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. రీ షెడ్యూల్ చేసి లాంగ్ టర్మ్ ఇన్స్టాల్‌మెంట్‌లు వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీలో ఆరు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏరియల్ సర్వే నిర్వహించి కొల్లేరు వరకూ వెళ్లి తర్వాత బుడమేరును అధ్యయనం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కృష్ణనదికి వస్తున్న వరదపై క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వివరించారు. బుడమేరులో ఇంకా పని ముమ్మరంగా జరుగుతోందని అన్నారు. ముందు బుడమేరు బ్రీచ్ క్లీన్ చేయాలని.. అప్పుడే తాము చేసే పనికి సార్థకత అవుతుందని తెలిపారు. ఆర్మీ అధికారులు కూడా ఇది కొత్త వర్కు అంటున్నారని చెప్పారు. శానిటేషన్ పనులు 76.2 శాతం జరిగాయని చెప్పారు. ఎక్కడైనా వరద బాధితులకు ఇచ్చే ఫుడ్ క్వాలిటీ బాగోకపోతే తయారీ దారులను తప్పించి వేరే వారికి అప్పగిస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో

వరద బాధితులకు రేషన్‌కార్డు లేకున్నా ఫ్రీగా నిత్యావసరాల పంపిణీ.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 06:

వరద బాధితులకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలను పంపిణీ చేయనుంది. సుమారు 2 లక్షల మంది లబ్ధిదారులకు నిత్యాసవరాలను అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మొదటగా 179వ వార్డు, 3 గ్రామ సచివాలయ పరిధిలో నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నారు. ముంపు బాధితులందరికీ నిత్యావసర సరుకులు అందించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.. అధికారులు అహర్నిశలు పనిచేస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని వరద బాధితులకు 25 కిలోల బియ్యంతో పాటు కిలో కందిపప్పు, లీటర్ వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లిగడ్డలు, 2 కిలోల ఆలుగడ్డలను 2 బ్యాగులుగా చేసి పంపిణీ చేస్తామని చెప్పారు. ముందుగా ఎక్కువ ముంపునకు గురైన ప్రాంతాల్లో పంపిణీ మొదలుపెట్టి.. మిగతా ప్రభావిత ప్రాంతాల్లో పంచనున్నట్టు మంత్రి నాదెండ్ల. దాదాపుగా ఒక్క రోజులోనే నిత్యావసర సరుకుల పంపిణీని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. నిత్యావసరాల కోసం రేషన్ కార్డులు అవసరం లేదనీ.. వరద బాధితులుగా గుర్తించి అందిస్తున్నట్లు చెప్పారు. ఆధార్ కార్డు నమోదు ద్వారా పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

4లో

కేంద్రం గుడ్‌న్యూస్.. భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు..!

వృద్ధురాలు శ్రీమతి కృష్ణవేణి వేదన

పెద్ద మనసుతో విన్న పవన్ కళ్యాణ్.!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి సెప్టెంబర్ 06: ఆకివీడు నుంచి సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చిన వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించి, సమస్య పరిష్కరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకివీడుకు చెందిన 75ఏళ్ల వృద్ధురాలు శ్రీమతి కంకణాల కృష్ణవేణికి తన కుటుంబ కష్టాలు చెప్పుకొనేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని వెదుక్కొంటూ విజయవాడ వచ్చేసింది.

విజయవాడలో ఉంటారని చెబితే వచ్చేసిందామె. బుధవారం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ కమిషనరేట్ కి వస్తున్నారని తెలుసుకొని గేటు బయట కూర్చోంది. సమావేశం ముగించుకొని వెళ్తుంటే తన బాధ చెప్పుకోవాలని ముందుకు వచ్చిన ఆ వృద్ధురాలి పరిస్థితి చూసి పవన్ కళ్యాణ్ చలించిపోయారు. ఆ పెద్దామె ఎప్పుడు తిన్నాదో ఏమో అని... తన సిబ్బంది వాహనంలోకి ఆమెను ఎక్కించి తన కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఆమెకు భోజనంపెట్టించి ఆ తరవాత సమస్యలు విన్నారు.ఆకివీడులోని చేయానగరం ప్రాంతానికి చెందిన శ్రీమతి

కంకణాల కృష్ణవేణి భర్త మరణించారు. ఒక్కగానొక్క కొడుకు ముత్తయ్య బొమ్మలు అమ్ముకొంటూ ఇంటిని నెట్టుకొస్తున్నాడు. ఓ రేకుల షెడ్ లో నివాసం. ఆమెకు వచ్చే వృద్ధాప్య పింఛను మందులకు సరిపోతుంది.

మిగతా 2లో

2లో

ఏపీలో వైన్ షాపులు బంద్..!

ఇక కళ్లద్దాలు అక్కర్లేదు..

ఈ చుక్కలతో చత్వారం మాయం..!

-15నిమిషాల్లోనే ప్రభావం..

అత్యంత చవగ్గా అందుబాటులోకి.!

-అభివృద్ధి చేసిన ముంబై సంస్థ

ఎంటోడ్ ఫార్మాస్యూటికల్స్.

-ప్రెసు' ఐడ్రాప్స్ పేరుతో అందుబాటులోకి.

-ప్రపంచవ్యాప్తంగా 180 కోట్ల

మందికి ఇది శుభవార్తే

వేసుకున్న 15 నిమిషాల్లోనే ప్రభావం.

-కేవలం రూ.350కే అందుబాటులోకి.

4లో

జగన్ లండన్ ప్రయాణానికి హైకోర్టు బ్రేక్..!

- -ముఖ్యమంత్రి పదవి పోవడంతో జగన్ డిప్లోమాట్ పాస్‌పోర్టు రద్దు.
- -లండన్ ప్రయాణంను వైఎస్ జగన్ వాయిదా.
- -జనరల్ పాస్‌పోర్టు ఏడాది మాత్రమే అని కోర్టు.. ఐదేళ్లు కావాలని జగన్.

ముఖ్యమంత్రి పదవి పోవడంతో జగన్ డిప్లోమాట్ పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక జనరల్ పాస్‌పోర్ట్ కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు.

వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.

-వరద బాధితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది.

-చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు అండగా నిలిచేందుకు ముమ్మర చర్యలు.

-అవివేకంతోనే జగన్ అర్థంపర్థం లేని ఆరోపణలు.

-వరద బీభత్సాన్ని కేంద్ర బృందం స్వయంగా పరిశీలించింది.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 06: విజయవాడలో బుడమేరు ఉగ్రరూపంతో ముంపుకు గురై తీవ్ర నష్టాన్ని చవిచూసిన బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ భరోసా ఇచ్చారు. శుక్రవారం అజిత్ సింగ్ నగర్ లో వరద బీభత్సంతో ఐదవ రోజు కూడా ఇంకా నీట మునిగిన ప్రాంతాలలో మంత్రి ఫరూక్ మోకాటి లోతు నీళ్లలో పర్యటించారు. ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పర్యటించారు.అజిత్ సింగ్ నగర్, దాబ కొట్ల రోడ్డు, ముస్తఫా మస్జిద్ వీధి తదితర ప్రాంతాల్లో మోకాటి లోతు నీళ్లలో వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడంతో ట్రాక్టర్ పై ప్రయాణించి మంత్రి ఫరూక్ పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాలలో మంచినీళ్ల బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు తదితర నిత్యావసరా లను మంత్రి పంపిణీ చేశారు. ముంపుకు గురి కావడంతో ముస్తఫా మస్జీదులో పంపింగ్ మోటర్ కాలిపోయిందని, మైక్ ఆడియో ఎక్విప్మెంట్ పూర్తిగా దెబ్బతినిందని, ప్రేయర్ మ్యాట్లు దెబ్బతిన్నాయని మస్జిద్ నిర్వాహకులు మంత్రి ఫరూక్ కు తెలుపుతూ ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ ముంపు ప్రాంతాలలో ఉన్న మస్జిద్ లలో డ్యామేజీలు, వివిధ వివిధ రకాల నష్టాలపై మస్జిదుల వారీగా నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని వక్ఫ్ బోర్డు సీఈఓ ను ఆదేశి%శీ%చారు.నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలను మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా తీసుకుంటామని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి విపత్తు సమయంలో కూడా అవివేకంతో అర్థం పర్థం లేని ఆరోపణలను చేస్తు%శీ%డటం తనలోని సైకోతత్వాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నాడని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సమయంలో తనను కలిసిన మీడియాతో మంత్రి ఫరూక్ మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నిద్రాహారాలు మాని మంత్రివర్గంతో పాటు అధికార యంత్రాంగం వరద బాధితులను ఆదుకునేందుకు తక్షణ చర్యల్లో భాగంగా యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో పనులు నిర్వహిస్తుంటే వైసిపి నాయకులు బురదజల్లేందుకు ప్రయత్నిస్తుండడం చూసి రాష్ట్ర ప్రజలంతా సైకో వైసిపి, సైకో వైసీపీ నాయకుల తీరును చూసి రాష్ట్ర ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని విమర్శించారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముంపు ప్రాంతాల్లో పర్యటించడం లేదని విమర్శిస్తున్న వైసీపీ నాయకులకు పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఏ కారణంతో పర్యటించలేదు.. తాను పర్యటిస్తే వచ్చే ఇబ్బందులపై బాధ్యత కలిగిన నాయకుడిగా వరద సహాయక చర్యలు పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న విషయాన్ని వైసిపి నాయకులు చూస్తుండకపోవడం, పదేపదే పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేస్తు%శీ%డడం అర్థరహితమని ఫరూక్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ప్రాంతం వరద బీభత్స తాకిడికి అతలాకుతలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క వరద బాధితులని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. వరద బీభత్స నష్టాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు, కేంద్ర ప్రత్యేక బృందం పరిశీలించిందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ప్రభుత్వ శాఖల వారిగా పూర్తి వరద నష్టాన్ని అంచనా వేసి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలక శాఖ మంత్రి నారాయణ లతో మంత్రి ఫరూక్ సమావేశమయ్యారు. బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితి, క్షేత్రస్థాయిలో వరద సహాయక చర్యలు తదితర అంశాలపై ఫరూక్ చర్చించారు.

వరద బాధితులకు అండగా స్వయం సహాయక సంఘాలు.

-అర్బన్ నియోజకవర్గం నుంచి 3 లక్షల 5వేల రూపాయల సాయం.

-అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చెక్ అందజేసిన స్వయం సహాయక సంఘాలు.

-మహిళా సంఘాల ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.

-బాధితులను ఆదుకునేందుకు మరింత మంది ముందుకు రావాలని పిలుపు.

ఆంధ్ర ప్రగతి అనంతపురం సెప్టెంబర్ 6: విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు ముందుకొచ్చారు. నియోజకవర్గంలో మొత్తం 3200 స్వయం సహాయక సంఘాల గ్రూపులు ఉండగా 30500 మంది సభ్యులు ఒక్కో మహిళ 10 రూపాయలు చొప్పున మొత్తం మూడు లక్షల 5 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తానికి సంబంధించిన మెగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మాజీ మేయర్ స్వరూప ఆధ్వర్యంలో అందజేశారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో చెక్ అందజేసి వరద బాధితులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అనంతపురం జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు, మాజీ మేయర్ స్వరూపతోపాటు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ ఏ విపత్తు వచ్చినా అనంతపురం జిల్లా ప్రజలు ఆదుకునేందుకు ముందుకు వస్తారన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలు మొదటి అడుగు వేయడం సంతోషంగా ఉందన్నారు. రేపటి నుంచి తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి వరద బాధితులకు అందేలా చూస్తామని ఆమె అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలు ముందుకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. చిరువ్యాపారాలు, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలే ఈ విధంగా సాయం చేసేందుకు ముందుకు వచ్చినప్పుడు మిగిలిన వారు కూడా స్పందిస్తే వరద బాధితులను కచ్చితంగా ఈ విపత్తు నుంచి ఆదుకోగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంపై మానవతా దృక్పథంతో ఆలోచించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి కోరారు.

వరద బాధితులకు
ఆళ్లగడ్డ ప్రజలుచేయూత.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 06: విజయవాడలోని వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ, భూమా శోభా నాగిరెడ్డి ట్రస్టు తరపున 5 లక్షల విరాళం ను అందించడం జరిగింది. 5 లక్షల చెక్కుతో పాటు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పిలుపు మేరకు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాల టీడిపి నాయకులు అందించిన ఎనిమిది లక్షల 50వేల రూపాయలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రకటించిన ఐదు లక్షల రూపాయలు టోటల్ 13 లక్షల 50 వేల రూపాయల చెక్కును విజయవాడ కలెక్టరేట్లో సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి ఆయనకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మరియు ఆళ్ళగడ్డ టీడీపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అందించడం జరిగింది. వరదల్లో చిక్కుకుని తల్లడిల్లిపోతున్న ప్రజలకు మేమున్నాం అంటూ అండగా ఉండి ఆర్థిక సాయం అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

బాధితులకు రుణ సాయం

(మొదటి పేజీ తరువాయి)3లక్షల 12 వేల 300 ఫుడ్ ప్యాకెట్లను ఇప్పటివరకు పంపిణీ చేశామని అన్నారు. నాలుగు లక్షల 51 వేల ప్యాకెట్ల పాలు పంపిణీ చేశామని సీఎం చంద్రబాబు వివరించారు. భారీ వర్షాలతో పాడైన 490 కిలో మీటర్లు రోడ్లను మరమ్మతు చేసినట్లు వివరించారు. భారీ వర్షాలతో వరదలతో నిండిపోయిన 10వేల ఇళ్లను ఇప్పటికే శుభ్రం చేశామని.... రాత్రికి మరో 15వేల ఇళ్లను శుభ్రం చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా రవాణా విషయంలో 681 వాహనాలు పనిచేస్తున్నాయని.. అలాగే 1300 పీడీఎస్ ట్రక్కులు పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవేకాకుండా 161 పవర్ బోట్లను ఇంకా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భారీ వర్షాల వల్ల ఏపీ వ్యాప్తంగా 28మంది చనిపోయినట్లు గుర్తించామని అన్నారు. వారి అంత్యక్రియలు చేసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చామని అన్నారు. చాలామంది ఎలక్ట్రిషియన్లు ప్లంబర్లు అవసరమని అన్నారు. స్టవ్ రిపేర్ ఇతర స్పేర్ పార్టులు మార్చే విధంగా సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. ఏపీలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఉపాధి కల్పించాలని అనుకుంటున్నామని అన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి మంత్రులు, అధికారులు, టీడపీ నేతలు త్వరగా సాయం అందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎక్కడా అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంట్లో పుస్తకాలు పోవడం, ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా పోయాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

వృద్ధురాలు శ్రీమతి కృష్ణవేణి వేదన పెద్ద మనసుతో విన్న పవన్ కళ్యాణ్.!

(మొదటి పేజీ తరువాయి)ఇంటి స్థలం ఉన్నా, తనకు ఇల్లు కట్టుకునే స్థోమత లేదని, కొడుకు ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇల్లు కట్టించాలని కోరడంతో పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. పశ్చిమగోదావరి జిల్లా జిల్లా కలెక్టర్ కు ఈ వృద్ధురాలి బాధలు తెలియచేయాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. శ్రీమతి కృష్ణవేణిని జాగ్రత్తగా ఆకివీడు ఆమెకు పంపి, కొడుకుకి అప్పగించాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ తో పేషీ అధికారులు మాట్లాడారు. వివరాలు అందించారు. అదే విధంగా శ్రీమతి కృష్ణవేణిని ప్రత్యేక వాహనంలో ఆకివీడు చేర్చి ఆమె కుమారుడు ముత్తయ్యకు అప్పగించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి సిహెచ్.నాగరాణి ఆదేశాలతో గృహ నిర్మాణశాఖ అధికారులు శ్రీమతి కృష్ణవేణికి ఆకివీడులోని ఉప్పనపూడి లే అవుట్ లోని 1896 సర్వే నంబరులో ఉన్న స్థలాన్ని గురువారం ఉదయం పరిశీలించారు. అక్కడ ఇంటి నిర్మాణం నిమిత్తం అవసరమైన నిధులు మంజూరు చేశారు. వెంటనే నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

జగన్ లండన్ ప్రయాణానికి హైకోర్టు బ్రేక్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 06: ముఖ్యమంత్రి పదవి పోయాక వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే పార్టీకి సిట్టింగులు, కీలక నేతలు గుడ్ బై చెబుతున్నారని సతమతం అవుతుండగా అధినేతకు తాజాగా మరో ఊహించని ఝలక్ తగిలింది. వైఎస్ జగన్ పాస్‌పోర్టు రద్దయ్యింది. దీంతో ఆయనకు పాస్‌పోర్టు కష్టాలూ వచ్చిపడ్డాయి. ముఖ్యమంత్రి పదవి పోవడంతో జగన్ డిప్లోమాట్ పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక జనరల్ పాస్‌పోర్ట్ కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు. 5 సంవత్సరాలు జనరల్ పాస్‌పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆదేశించడం జరిగింది. ఈ వ్యవహారంపై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో మాజీ సీఎం పిటీషన్ దాఖలు చేశారు. అయితే.. దీనిపై విచారించిన కోర్టు.. కేవలం ఒక సంవత్సరానికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. అయితే.. తనకు ఐదు సంవత్సరాలకు పాస్ పోర్టు ఇవ్వాలని హైకోర్టులో వైఎస్ జగన్ ఇవాళ.. లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ పిటిషన్‌పై విచారణ సోమవారానికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వాయిదా వేసింది. దీంతో లండన్ ప్రయాణంను వైఎస్ జగన్ వాయిదా వేసుకున్నారు. వాస్తవానికి వైఎస్ జగన్ సెప్టెంబర్-03న సతీసమేతంగా లండన్ బయల్దేరి వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల అనుమతి కూడా ఇచ్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం 25 దాకా అక్కడే ఉండాలని భావించారు. ఈ క్రమంలో అక్రమాస్తుల కేసులు ఒకవైపు.. ముఖ్యమంత్రిగా పాలనా సమయంలో తీసుకున్న అనుచిత నిర్ణయాలపై విచారణలు ఇంకోవైపు.. పార్టీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బీద మస్తాన్‌రావు రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లేందుకు సమాయత్తం కావడం, పార్టీకి ఉన్న 11 మంది రాజ్యసభ సభ్యుల్లో నలుగురు తప్ప మిగతావారు పక్కచూపులు చూస్తున్నారన్న ప్రచారంతో భవిష్యత్‌పై వైసీపీ శ్రేణులు కలవరపడుతున్నాయి. ఈ తరుణంలో ఆయన విదేశీ పర్యటన వారిని ఇరకాటంలో పడేస్తోంది. దీనికి తోడు పాస్‌పోర్టు కూడా రద్దు కావడంతో చేసేదేమీ లేక వాయిదా వేసుకున్నారు. అంతేకాదు.. డిప్లోమాట్ పాస్‌పోర్టుకు బదులుగా జనరల్ పాస్‌పోర్టుకు అప్లయ్ చేసుకున్నారు. ఇందులోనూ ఏడాది మాత్రమే అని కోర్టు.. ఐదేళ్లు కావాలని జగన్ అడుగుతున్నారు. ఏపీ హైకోర్టు సోమవారం నాడు ఏం తేలుస్తుందో చూడాలి మరి.

ఏపీలో వైన్ షాపులు బంద్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 06: ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 7వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు ప్రకటించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.. వారంతా ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. కానీ.. ఎలాంటి ప్రకటన రాలేదు. ప్రభుత్వం వీరి గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.గత ప్రభుత్వ హయాంలో తమను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేశారని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చెబుతున్నారు. కానీ.. ఇప్పుడు తమ ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వస్తే.. 15 వేల మంది కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడతారని వాపోతున్నారు. తమ విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకే రేపు నుంచి మద్యం దుకాణాలు మూసివేయాలని నిర్ణయానికొచ్చారు.

అక్టోబర్ నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రానుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 వ తేదీ నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామని ప్రకటించారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖలో భారీగా అవినీతికి పాల్పడిందని.. ఈసారి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా.. కొత్త మద్యం పాలసీలో మార్పులు, చేర్పులపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

మద్యం రేట్లను కూడా భారీగా తగ్గించే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం నిషేధం పేరుతో.. ధరలను విపరీతంగా పెంచేసి, నకిలీ బ్రాండ్లను దించేశారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతో మద్యం ప్రియుల జేబులు గుల్ల కావడమే కాకుండా.. ఆరోగ్యమూ చెడిపోయింది. దీంతో కూటమి ప్రభుత్వం తక్కువ ధర కేటగిరీలో వివిధ రకాల ప్రముఖ బ్రాండ్ల క్వార్టర్ బాటిల్ ధరను 80 నుంచి 90 రూపాయలకే విక్రయించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలు
విజయవంతం చేసినందుకు సన్మానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల పట్టణంలోని టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి సమక్షంలో ఎన్ఎండి ఫిరోజ్ సార్ పిఏ అలీ , ఎన్ఎండి ఫరూక్ సార్ సోషల్ మీడియా పిఆర్ఓ ముద్దం నాగ నవీన్ , ఎన్ఎండి ఫిరోజ్ సార్ సోషల్ మీడియా పిఆర్ఓ ఫరూక్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని మాట్లాడుతూ ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్క వార్డు ప్రజలు గ్రామ ప్రజలు నిర్వహించిన ప్రతి ప్రోగ్రాంకు అటెండ్ అవ్వడానికి షెడ్యూల్ని తయారు చేస్తూ ఎవరి మనసు నొప్పించకుండా ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి వారి నిర్వహించిన బర్త్ డే ప్రోగ్రామ్ ను విజయవంతం చేసి ఉదయం 7 నుండి రాత్రి 11:30 వరకు షెడ్యూల్ తయారుచేసి దాని ప్రకారం ప్రతి ఒక్కరి ఫంక్షన్ అటెండ్ అవ్వడానికి మరియు అటెండ్ అయిన ఫంక్షన్ను ప్రజలందరూ తెలియడానికి సోషల్ మీడియాలో వీరు చేసిన కృషి చాలా అమోఘం అన్నారు . వీరి ద్వారా సరైన సమయపాలన పాటిస్తూ ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసినందుకు వీరిని ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో దీపక్ రెడ్డి , షాకీర్ , బ్యాంకు తిమ్మయ్య , శీను తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మట్టి గణేష్ విగ్రహాలు పంపిణీ
కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.

-బాల అకాడమీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచిత గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల పార్క్ రోడ్డు లో గల బాల అకాడమీ మరియు రవీంద్ర విద్యాసంస్థలు అధినేత రవీంద్ర , మాధవిలత ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి మన పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని ముఖ్య ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా వినాయక చవితి నిర్వహించుకుంటారని ప్రతి ఒక్కరూ వినాయక చవితి రోజు వినాయకుని పూజిస్తారని కావున దయచేసి అందరూ మట్టి వినాయకుని విగ్రహాలనే వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ సుధాకర్ రెడ్డి , పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం చేసిన కేబుల్ ఆపరేటర్లు

-కేబుల్ ఆపరేటర్లను అభినందించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి అందాల సెప్టెంబర్ 06: నంద్యాల కేబుల్ ఆపరేటర్లు నంద్యాల కమ్యూనికేషన్ (సిటీ కేబుల్) , ఎమ్ఆర్ కేబుల్ ఆపరేటర్లు వరద బాధితుల కోసం 400 దుప్పట్లను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి ఆధ్వర్యంలో విజయవాడకు పంపించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వరద బాధితుల కోసం తమ వంతు సహకరించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ వరద బాధితుల కోసం ఎంతో కొంత సహకరించాలన్నారు . అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతను తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు . ఆపద సమయంలో ఆదుకున్న వ్యక్తి దైవంతో సమానమన్నారు ఇప్పుడు మనకు సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని మన ఆంధ్రప్రదేశ్ ని మనమే అభివృద్ధి చేసుకోవాలన్నారు . అలాగే సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేసి వరద బాధితుల కోసం ఎంతో కష్టపడుతున్నారు అన్నారు. అలాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి సహకారం వారు చేస్తున్నారన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు వరద బాధితులను పరామర్శించి వారికి కావాల్సిన సహాయ సహకారాలు చేస్తున్నారన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ మంచి మనసుతో ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

వరద బాధితులకు భారీగా తరలి వెళ్ళిన సహాయం

మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో భారీగా నిత్యవసర సరుకులు విజయవాడకు తరలింపు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: విజయవాడ ముంపు బాధితుల సహాయార్థం జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి పిలుపుమేరకు భారీగా లారీలలో నిత్యవసర సరుకులు విజయవాడకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆపన్న హస్తం పేరుతో నంద్యాల నుంచి భారీగా నిత్యవసర సరుకులు విజయవాడకు పంపించడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వరద సహాయక చర్యలకు నంద్యాల నుండి భారీగా లారీలలో నిత్వసర సరుకులు తరలి వెళ్లడం జరిగిందని దీనిని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ జండా ఊపి ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు , యువనేత నారా లోకేష్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల నుంచి భారీగా సహాయ సహకారాలు నిత్యవసర సరుకులు విజయవాడకు తరలించడం శుభపరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు ఇప్పుడు వరద బాధితులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ (బుజ్జి) కొండారెడ్డి షాకీర్ అలీ అక్బర్ ఎన్ఎండి ఫరూక్ షేక్ మున్నా జనార్ధన్ బషీర్ ఆదిల్ ఇమ్రాన్, శంకర్ సుబ్బయ్య బుజ్జి గాంధీ తదితరులు పాల్గొన్నారు

పర్యావరణహితంగా..
పార్వతీ పుత్రుడ్ని పూజిద్దాం.! -ఎన్ఎండి ఫిరోజ్.

-స్మార్ట్ సిటీ నంద్యాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల సూరజ్ గ్రాండ్ హోటల్ దగ్గర స్మార్ట్ సిటీ నంద్యాల ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాలు పంపిణి కార్యక్రమం చేపట్టారు దీనికి గంగిశెట్టి దీపక్ స్పాన్సర్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్ , రామకృష్ణ కాలేజీ అధినేత రామకృష్ణ రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తులసి రెడ్డి , ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త , టూ టౌన్ సీఐ ఇస్మాయిల్ , కిచెన్ గార్డెన్ అధినేత ఎల్లల స్వామి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మానవ తప్పిదాలు ప్రకృతి వైపరిత్యాలై.. జీవరాసుల మనుగడ ప్రమాదకరంగా, ప్రశ్నార్థకంగా మారుతుందని. సర్వం కాలుష్యమయమై పంచభూతాలు కన్నీరుపెడుతున్నాయని.. ఇలాంటి సమయంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వినాయక చవితి పర్వదినాన హానికర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టి ప్రతిమలను పూజిస్తే జలవనరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ నంద్యాల సభ్యులు పాల్గొన్నారు.

93 పరిశ్రమల యూనిట్లకు
8.43 కోట్ల సబ్సిడీ మంజూరు

పరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి.

-జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 06: జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 93 పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రీనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 8 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, స్టాండ్ అప్ ఇండియా కింద నిర్దేశించిన 66 యూనిట్ల లక్ష్యం మేర యూనిట్ల నెలకొల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకులకు పంపిన 119 దరఖాస్తులలో 21 యూనిట్లు మంజూరు చేసినట్లు లీడ్ డిస్టిక్ మేనేజర్ జిల్లా కలెక్టర్ నివేదించగా అందరినీ సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎగుమతులకు సంబంధించి సంస్థ లేకపోవడం వల్ల జిల్లా రెవెన్యూ అంతా కృష్ణపట్నం పోర్టుకు వెళుతుందని ఈ ప్రాంతంలో సంబంధిత సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కొరకు ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఈ పార్కును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అర్బన్ డెవలప్మెంట్ చార్జెస్ (ల్యాండ్ కన్వర్షన్, రెవెన్యూ) లో ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు వంద శాతం రియంబర్స్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు సంబంధించి నూతన పరిశ్రమల ఏర్పాటులో విద్యుత్ ఇన్స్టాలేషన్ చార్జెస్ (ట్రాన్స్ఫార్మర్స్) భారంగా ఉన్నాయని వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల మంజూరు కొరకు ప్రత్యేకమైన దినాన్ని కేటాయించవలసిందిగా కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్టీవో శివారెడ్డి, డిపిఓ మంజులవాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా
తాటికొండ బుగ్గరాముడు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల ఎమ్మెల్యే,న్యాయశాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఆదేశాల మేరకువిజయవాడ వరద బాధితులకు బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,38వార్డు వైస్సార్ నగర్ టిడిపి ఇంఛార్జి తాటికొండ బుగ్గరాముడు అండగా నిలిచాడు. విజయవాడ లో వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు 100 దుప్పట్లు,50 స్పెటర్లు అందజేశారు. అంతే కాకుండా వినాయక పర్వదినం సందర్భంగా నంద్యాల పట్టణంలోని పలు వీధులలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల కు 45,000 వేలు రూపాయలు చందా సహాయం అందజేశారు.15 వినాయక విగ్రహాలకు ఒక్కక్క విగ్రహానికి 3 వేల రూపాయల చొప్పున 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

-జిల్లా మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 06: వినాయకునికి పూజలు చేయడం వల్ల విజ్ఞతలు తొలగిపోతాయని.... వినాయక చవితి పండగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు కూడ ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడు ఉన్నట్టు చెప్పారు. ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత, సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం, సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు జిల్లా సమగ్రాభివృద్ధిని తీసుకురావాలని అక్షాంస్తూ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

బాల అకాడమీ పాఠశాల ఆధ్వర్యంలో
మట్టి వినాయకుల పంపిణీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు బస్టాండ్ నందలి లక్ష్మి గణపతి గుడి ఆవరణములో రవీంద్ర విద్యా సంస్థలు, బాల అకాడమీ పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారము పాఠశాల కరెస్పాండెంట్ నంద్యాల జిల్లా శ్రీ గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సెక్రటరీ ఎం జీవి రవీంద్రనాథ్, మాధవీలత దంపతులు సహకారముతో గత 18సంవత్సరాలుగా శాస్త్రయుక్తంగా పూజ గావించిన స్వచ్ఛమైన చెరువు మట్టితో తయారు చేయబడిన సుమారు ఆరు వేల మట్టి గణనాథులను ఉచితముగా పుర ప్రజలకు వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నంద్యాల టి.డి.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి .ఫిరోజ్ మాట్లాడుతూ అందరు మట్టి వినాయకులనే పూజించాలని ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన తీసుకురావాలని తెలియచేసారు. అలాగే నంద్యాల పట్టణ 1టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చెరువు నీరు కలుషితము కాకుండా సురక్షితమైన మంచి నీరు మనకు ఉండాలని అందుకు మట్టి వినాయకులే అందరూ పుజించేలా ప్రోత్సహించాలని

తెలియజేసారు.పల్లె.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని మనము రక్షించుకోవాలన్న మట్టి వినాయకుల విగ్రహాలను పూజించి మన ఆరోగ్యము కాపాడుకోగలమని తెలయజేసారు.నంద్యాల జిల్లా శ్రీ గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సెక్రటరీ ఎం జి వి రవీంద్రనాథ్ రవీంద్ర విద్యా సంస్థల ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ పర్యావరణమును కాపాడుకోవడానికి మనము అందరము మట్టి వినాయకులే పూజించాలి మట్టి వినాయకుని వలన కలుగు అనేక ప్రయోజనాలను మరియు ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను వాడటము వలన వచ్చే

నష్టాలను మరియు మట్టి వినాయకుల విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమములో నంద్యాల టి.డి.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి .ఫిరోజ్ ,1టౌన్ సీఐ . సుధాకర్ రెడ్డి, బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్,ప్రిన్సిపల్ మాధవీలత,పల్లె. వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే.
-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: నంద్యాల జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తు వారి యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం పోలీసుల సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ వెల్ఫేర్ డే" ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ సందర్భంగా నేడు

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క సమస్యల గురించి అనగా ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు, సపెన్షన్ నుండి విధులకు మొదలగు సమస్యలను జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను తెలుసుకొని మీ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సంభందిత అధికారులకు ఆదేశాలిచ్చి సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కల్పించడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా
బట్టలు వంట నూనె సేకరణ

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విజయవాడలో వరదల వల్ల నష్టపోయిన ప్రజలు ఆదుకునేందుకు జిల్లాలో నిత్యావసర వస్తువులు బట్టలు నూనె లాంటి సరుకులను. నిధి వసూళ్లు. సేకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఒక ప్రకటనలో పార్టీ నాయకత్వానికి పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో బట్టలు నిత్యా వసర వస్తువులు సేకరణలో భాగంగా సూర్య డ్రెస్సెస్ అధినేత ఎస్ రియాజ్ ఇచ్చిన బట్టలను గెలివి ఆయిల్ అధినేత రామకృష్ణ ఇచ్చిన ఆయిల్ ప్యాకెట్లను సిపిఐరాష్ట్ర కేంద్రం విజయవాడకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా వస్తువులను సేకరించి రాష్ట్ర కేంద్రానికి పంపడం ద్వారా వారి నుండి వరద బాధితులకు అందుతాయని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కే రామకృష్ణ గారి నాయకత్వంలో పార్టీ ప్రజా సంఘాలు వరదల వల్ల నష్టపోయిన ప్రజలనుఅనేక విధాలుగా ఆదుకునేందుకు. ముందుందని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని పై నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. బేతంచెర్ల మండల కార్యదర్శి వై. భార్గవ్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలి.
-ఎస్ఐ ఏన్. రామ్మోహన్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 06: ప్రజలందరూ గ్రామాల్లో ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది పోలీస్ స్టేషన్లో గణేష్ కమిటీ సభ్యులు, నాయకులు, వినాయక మండప దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహానంది మండలంలో జరగనున్న వినాయక చవితి పర్వదిన సందర్భంగా, జరిగే కార్యక్రమాల్లో డీ జే లకు అనుమతి లేదన్నారు. మండప నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే.. చర్యలు తీసుకుంటామన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల్లో అర్లలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వినాయక మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, మండప నిర్వహకులదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో,హోటల్లో మద్యం సేవిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక విగ్రహం ఊరేగింపు వద్ద మద్యం తాగి ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు చేయకూడదన్నారు..ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, మిద్దె శివ, మాజీ ఎంపిటిసి నాగరాజు, రామచంద్రుడు, గణేష్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడు గ్రామం లో నెల కొన్న సమస్యల ను పరిష్కరించాలి

ఆంధ్ర ప్రగతి గోస్పాడు సెప్టెంబర్ 06: గోస్పాడు గ్రామంలో అనేక వార్డులలో రోడ్డు నిర్మాణం. వీధి కాలవలు. కరెంటు స్తంభాలు లేకపోవడంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఎంపీడీవో అధికారులు గ్రామంలో ప్రతి కాలనీ సందర్శించి రోడ్డు నిర్మాణం వీధి కాలవలు లాంటి మౌలిక వస్తువులు కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్. సిపిఐ మండల కార్యదర్శి. జి హరినాథ్ సిపిఐ మండల కార్యదర్శి ఎస్ జిలాని భాష డిమాండ్ చేశారు. గోస్పాడు గ్రామంలోని గిరిజన కాలనీలో సిపిఐ శాఖ సమావేశము నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకృద్దీన్. సిపిఐ మండల

కార్యదర్శి. జి. హరి నాథ్. మండల. సహాయ కార్యదర్శి. ఎస్. జిలాని బాషా. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. గోస్పాడు గ్రామంలో 25 కుటుంబాలతో గిరిజన కాలనీ ఏర్పడి దశాబ్దాల గడుస్తున్న రోడ్డు నిర్మాణం వీధికాలువలు వీధిలైట్లు లేక గిరిజన ప్రజలు ఎన్నోసార్లు మండల రెవెన్యూ అధికారులకు విన్నవించిన చెవిటిడి ముందర శంఖం ఊదినట్టే ఉన్నారని విమర్శించారు. గోస్పాడు గ్రామంలో బీసీ కాలనీ. ఏస్సీ కాలనీ లాంటి అనే కాలనీలు ఉండాలని ఏ కాలనీ లో చూసిన గాని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ మాదిరిగా ఉన్నాయి కావున మండల రెవెన్యూ అధికారులు ఆ సమస్యలపై పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పై నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలోశాఖ సభ్యులు షేక్ మౌలా రమేషు.అఖిమ్ భాష. మంగలి జయరాముడు. దూదేకుల పాపన్న. హుస్సేనమ్మ.బైరి. సుబ్బమ్మ. నా సరి కోమలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు శుభవార్త..
టీటీడీ ఆలయాల్లో నిత్యం తిరుపతి లడ్డూలు.!

ఆంధ్ర ప్రగతి తిరుపతి సెప్టెంబర్ 06: తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డులంటే భక్తులకూ ఎంతో ఇష్టం. అయితే భక్తుల ఇష్టాన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారీలు అడ్డదారి తొక్కుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేయడంతోపాటు, భాగ్యనగరంలోని అందరి భక్తులకు

లడ్డూను అందుబాటులోకి తెచ్చేలా.. తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు వారంలో ఒకరోజే అందుబాటులో ఉండే తిరుపతి లడ్డూ ఇకపై అన్ని రోజులు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని హిమాయత్?నగర్?టీటీడీ దేవాలయం ఇన్?స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. ఇక నుంచి ప్రతిరోజూ హైదరాబాద్?నగర భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు(టీటీడీ)లో రూ.50కే లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఇప్పటివరకు కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూలు విక్రయించేవారు. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉండనుంది.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కావాలనే భక్తులు దళారులను ఆశ్రయించకుండా ఉండేందుకు టీటీడీ స్థానిక ఆలయాలతోపాటు సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు ప్రారంభమైంది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి లోని కోదండరామ స్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, అప్పలయాగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట లోని కోదండరామ స్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లిహిల్స్ టీటీడీ దేవాలయం, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, అమరావతి,రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు ప్రారంభమయ్యాయి. దీంతో స్వామివారి ప్రసాదం భక్తులకు మరింత చేరువైనట్లైంది.

ఇక కళ్లద్దాలు అక్కర్లేదు..
ఈ చుక్కలతో చత్వారం మాయం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 06: రీడింగ్ గ్లాసులకు ఇక చెల్లుచీటి చెప్పేయండి.సరికొత్త ఐడ్రాప్స్ త్వరలోనే మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. ఇండియన్ డ్రగ్ రెగ్యులేటరీ ఏజెన్సీ దీనికి కేవలం రూ.350కే అందుబాటులోకి అనుమతులు మంజూరు చేసింది.ముంబైకి చెందిన ఎంటోడ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిస్బియోపియా (దృష్టిదోషం) చికిత్స కోసం 'ప్రెసు' ఐడ్రాప్స్ అభివృద్ధి చేసింది. ప్రిస్బియోపియాతో ప్రపంచవ్యాప్తంగా 109 కోట్ల నుంచి 180 బిలియన్ల మంది ప్రజలు బాధపడుతున్నారు. అటువంటి వారికి ఈ డ్రాప్స్ ఎంతగానో మేలుచేయనున్నాయి.ఇది వయసుతో పాటు వచ్చే సమస్య. సాధారణంగా 40 ఏళ్ల వయసులో మొదలవుతుంది. 60 ఏళ్లు వచ్చే సరికి సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ



సమస్య ఉన్నవారికి దగ్గరి వస్తువులు సరిగా కనిపించవు. ఇప్పుడీ డ్రాప్స్కు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) అనుమ తినిచ్చింది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్సీవో) నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు డీసీజీఐ తాజాగా ప్రెస్వు డ్రాప్స్కు అనుమతులు మంజూరు చేసింది.దృష్టిదోషం ఉన్న వారిలో రీడింగ్ గ్లాసెస్ అవసరాన్ని తగ్గించేందుకు రూపొందించిన దేశంలోనే తొలి కంటి చుక్కలు ఇవేనని కంపెనీ పేర్కొంది. తాజాగా కంపెనీ పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేసుకుంది.ఈ కంటి చుక్కలు వేసుకున్న 15 నిమిషాలకే ప్రభావం కనిపిస్తుందని కంపెనీ పేర్కొంది. అక్టోబర్ మొదటి వారం నుంచి ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మార్కెట్లో ఈ ఐడ్రాప్స్ కేవలం రూ.350కే లభిస్తాయని కంపెనీ తెలిపింది.

కేంద్రం గుడ్‌న్యూస్.. భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 06: పెట్రోల్, డీజిల్ ధరలను దేశ వ్యాప్తంగా తగ్గించాలని కేంద్రం ప్లాన్ చేస్తోంది. కాగా, చమురు ధరలు ఈ ఏడాది జనవరి నుంచి కనిష్ట స్థాయికి పడిపోయాయి. దీంతోనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే, మార్కెట్‌లో ముడిచమురు ధరలు క్రమంగా తగ్గుతున్న సంగతి తెలిసిందే. గత 10 ఏళ్లలో జూన్ 2022లో గరిష్ఠంగా బ్యారెల్ ధర 115 డాలర్లుగా రికార్డైంది. ప్రస్తుతం 70 డాలర్లకు చేరింది.

అయితే, ముడి చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు పెట్రోల్, డీజిల్ రేట్లను ప్రభుత్వం పెంచింది. చమురుశుద్ధి కంపెనీలకు నష్టాలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలా చేస్తోంది. అయితే, ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

అలాగే, హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలో లీటర్‌కు 4 నుంచి 6 రూపాయలు తగ్గించనున్నట్లు చెబుతున్నారు.

5రోజుల్లో 10 లక్షల మందికి ఆహారాన్ని అందించాం: అక్షయపాత్ర.!

ఆంధ్ర ప్రగతి ఆమరావతి సెప్టెంబర్ 06: గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా .. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.